క్లుప్తంగా

కలెక్టర్‌కు ఫిర్యాదు

చివ్వెంల: ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని గుంజలూరు గ్రామానికి చెందిన పలువురు బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటరావు, డీఆర్‌డీఓ మధుసూదనరాజుకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, సైదులు, హనుమంతరావు, విక్రమ్, గోపిచందు సతీష్, గోపి, వెంకట్‌రెడ్డి, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

నూతనకల్: ఇండియా కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంతో పాటు గుండ్ల సింగారం ఐకేపీ కేంద్రాల్లో నిర్వహించిన కరపత్రాల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మరికంటి సైదులు, నకిరేకంటి సంజీవ, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆత్మకూర్(ఎస్): వడదెబ్బకు గురై మృతిచెందిన తాపీ మేస్త్రీ ఇందూరు వెంకన్న కుటుంబాన్ని లేబర్ అధికారులు ఆదుకోవాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా నాగయ్య అన్నారు. మండల పరిధిలోని బొప్పారంలో బుధవారం మృతిచెందిన తాపీ మేస్త్రీ ఇందూరు వెంకన్న మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళలర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, కంచనపల్లి సైదులు, గడ్డ ఉపేందర్, సిద్దల చంటి, బొజ్జ సతీష్, ముత్యాలు, వెంకన్న, ఎర్ర ఉమేష్, సుధాకర్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

డీఎస్పీని ఆదరించాలి



నాగారంలో ప్రచారం నిర్వహిస్తున్న డీఎస్పీ అభ్యర్థి కొంగరి లింగస్వామి

నాగారం: బహుజన రాజ్యం కోసం లోక్‌సభ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ)ని ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి కొంగరి లింగస్వామి కోరారు. బుధవారం మండ కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచారం కమిటీ నాయకుడు డి.విజయరామరాజు, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జీ సాయి, దాసరి బాలస్వామి, చిప్పలపల్లి నాగార్జున, నిరంజన్, పేరాల శ్రీనివాస్, పేరాల పెద్దశ్రీనివాస్, మల్లెపాక భాస్కర్, పవన్‌కళ్యాణ్, వినయ్, వీరన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

నూతనకల్: లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నూతనకల్ తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 169తో పాటు దిర్శనపల్లి, పెద నెమిల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునిత, ఎస్‌ఐ జూకూరి సైదులు, ఎంపీఓ శశికళ, ఆర్‌ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మద్దిరాల: మండలంలోని కుక్కడం, గుమ్మడవెల్లి గ్రామాల్లో బుధవారం పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ అమీన్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు వసతులు కల్పించాలన్నారు. అనంతరం జిల్లా బార్డర్ అయిన కుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

నోటుకు ఓటు అమ్మొద్దు



అర్వపల్లిలో పోస్టర్లను అతికిస్తున్న వెంకన్న

అర్వపల్లి: ఎన్నికల్లో ప్రజలు నోట్లకు, మద్యానికి అమ్ముడు పోకుండా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షుడు గుండు వెంకన్న కోరారు. నోట్లకు, మద్యానికి అమ్ముడు పోవద్దని జైభారత్ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను బుధవారం అర్వపల్లిలో గోడలకు అతికించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల జైభారత్ కన్వీనర్ వెంకట్, ఈదురు వీరపాపయ్య పాల్గొన్నారు.

నేడు అర్వపల్లికి వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ రాక

అర్వపల్లి: కాంగ్రెస్ విజయ సంకల్పయాత్ర-2లో భాగంగా అర్వపల్లిలో గురువారం జరిగే దివ్యాంగులు, వృద్ధుల సమావేశానికి రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యవర్మ రానున్నారని టీపీసీసీ వికలాంగుల విభాగం తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోనేటి వెంకన్న తెలిపారు. స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పంచాయతీలకు క్లోరోస్కోప్ కిట్లు

- చేతిపంపులు, బావులు, మిషన్ భగీరథ నీటి నాణ్యత పరీక్షలకు అందజేత
- కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన
- స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు చర్యలు

పెన్‌పహాడ్ : ఎండలు మండిపోతున్నాయి. దీంతో నిత్యం వాడే మంచినీటికి ప్రాధాన్యత ఏర్పడింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు భగీరథ నీరు సరఫరా జరుగుతోంది. కొన్ని చోట్ల బోరు, బావుల నుంచే లేదా ప్రత్యామ్నాయంగా నీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పైపులైన్ల లీకేజీ, ట్యాంకుల అపరిశుభ్రతతో అక్కడక్కడా నీరు కలుషితం అవుతుందనే వాదన కూడా వినిపిస్తోంది. దీంతో నీరు కలుషితం కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లోనే తాగునీటిని పరీక్షించేందుకు మండలంలోని అన్ని పంచాయతీలకు క్లోరోస్కోప్ కిట్లను అందించారు. చేతి పంపులు, మంచినీటి బావులు, ఇతర పథకాల నీటిని పరీక్షించేందుకు అందించిన క్లోరోస్కోప్ కిట్ల వినియోగంపై పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన కల్పించారు. పరీక్ష కిట్ల ద్వారా ప్రజలు నిత్యం వినియోగిస్తున్న నీటిలో ప్రమాణాలు ఏయే మేరా ఉన్నాయో వెంటవెంటనే తెలిసిపోతుందని గ్రామీణ నీటి సరఫరా అధికారులు పేర్కొంటున్నారు.



మహ్మదాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ నీటిని పరీక్షిస్తున్న అధికారులు (ఫైల్)

తేడాలుంటే ప్రత్యామ్నాయం

వాటర్ ట్యాంకులు, చేతిపంపులు, మంచినీటి బావుల నీటి నాణ్యత పరీక్షలపై పారదర్శకంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి తాగునీటి వనరు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. పరీక్ష నివేదిక ఆధారంగా నీరు తాగేందుకు పనికొస్తుందా...? లేదా...? అన్న వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. నాణ్యతలో తేడా వస్తే, అక్కడ సమీపంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో తాగునీటిని అందించనున్నారు.

వినియోగిస్తేనే సార్థకత...

అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకో నీటి నాణ్యత పరీక్ష కిట్లు సరఫరా చేసింది. వాటి నిర్వహణపై పంచాయతీ సిబ్బందికి నైపుణ్యం లేకపోవడంతో, వాటిని సక్రమంగా వినియోగించకపోవడంతో వాటిల్లోని రసాయనాలు, కరిగి పనికి రాకుండా పోయాయి. అంతే కాకుండా అప్పట్లో పంచాయతీ కార్యదర్శుల కొరత కూడా ఉండేది. ఇప్పుడు పంచాయతీతో కార్యదర్శి ఉండటంతో నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా కిట్లలోని రసాయనాలు అయిపోతే, పంచాయతీల నుంచి కొనుగోళు చేసుకునే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షల కిట్లను వినియోగిస్తేనే సార్థకత ఉంటుంది. ప్రజలు వ్యాధుల భారిన పకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

అన్ని పంచాయతీలకు కిట్లు అందించాం



ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మండలంలోని అన్ని పంచాయతీలకు నీటి పరీక్ష కిట్లను అందించాం. వాటి నిర్వహణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాం. పరీక్షలు జరిపే తీరుపై పర్యవేక్షణ చేస్తున్నాం. కిట్ల ద్వారా నీటిని పరీక్షిస్తే లోపాలు వెంటనే తెలిసిపోతుంది. అంతేకాకుండా నీటి సరఫరాకు ఆటంకం కలిగితే ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేస్తున్నాం.

– శ్రీనివాస్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట): కాంగ్రెస్‌పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఆ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సూర్యాపేటలోని 31, 32, 16, 3, 19, 17, 35, 36వ వార్డుల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ల్లో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సూర్యాపేట అభివృద్ధికి నిధులు తీసుకొస్తానన్నారు. ఈ ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిగా గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, కొండపల్లి దిలీప్‌రెడ్డి, జహీర్, ఎలిమినేటి అభినయ్, నాయకులు బైరు శైలేందర్, తంగెళ్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

పెన్‌పహాడ్: కేంద్రంలో బీజేపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం పెన్‌పహాడ్ మండలం మహ్మదాపురం, మేగ్యాతండా, ధర్మాపురం, భక్తాళాపురం, మొర్సకుంట తండా, గాజులమల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వరరావు, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, నాతాల వెంకట్‌రెడ్డి, నల్లపు రాంమ్మూర్తి, బుస్స వీరయ్య, భూక్య సందీప్, వెంకటేశ్వర్లు, కుందూరు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



పెన్‌పహాడ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు హాజరైన ప్రజలు

చివ్వెంల: కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వట్టిఖమ్మంపహాడ్, వాల్యతండ, జగనాతండా గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, కొండ వెంకన్న, యల్కపల్లి వెంకన్న, గోగుల ఈదయ్య, వీరబోయిన సైదులు యాదవ్, గోగుల శ్రీనివాస్, వీరబోయిన మహేష్, జంపాల అం.జయ్య, షేక్ పకీర్ సాహెబ్, గోగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి): కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు తొండ గ్రామంలో బుధవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొండ గ్రామ మాజీ సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, రామాంజయ్య, గోపాల్‌రెడ్డి, జైవీర్‌రావు, రామారావు, యాకన్న, వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి: భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం మండల పరిధిలోని అర్వపల్లి, రామన్నగూడెం, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, దాసరి సోమయ్య, శిగ నసీర్‌గౌడ్, రమావత్ భీముడు, వేములకొండ ఉప్పలయ్య, దోరెపల్లి మధు, లాలు, అంజయ్య, రాములు, లింగయ్య, మల్లయ్య, మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్, కరుణాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బుధవారం మద్దిరాల మండలం ముకుందాపురం ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పులిగిల్ల లింగయ్య యాదవ్, కారింగుల శ్రీను, మురళి, కృష్ణ, రేసు నాగన్న, మహేష్, శ్రీను, వెంకన్న, యాకస్వామి, లింగయ్య, వీరస్వామి, కర్ణాకర్, మమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : తొండ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నూతనకల్: కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నూతనకల్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, చురుకంటి చంద్రారెడ్డి, బాణాల సుదర్శన్‌రెడ్డి, బత్తుల నాగమల్లు, వేల్పుగొండ సురేష్, పంతం వెంకన్న, బాణాల మోహన్‌రెడ్డి, బిక్కి శ్రీనాథ్, పులుసు రవి, బత్తుల వెంకటనర్సు, బత్తుల రవి పాల్గొన్నారు.

నీటి సరఫరా పునరుద్ధరణ

సూర్యాపేట: మిర్యాలగూడ మండలం అవంతీపురం ప్లాంట్‌కు వచ్చే రా వాటర్ పంపింగ్ మెయిన్ పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీలను మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించామని మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవంతీపురం నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని 2 మున్సిపాలిటీలు హుజూర్‌నగర్, నేరేడుచర్ల (10 విలీన ఆవాసాలు), గరిడేపల్లి(40), మేళ్లచెరువు(6) నేరేడుచర్ల (38 గ్రామీణ ఆవాసాలు), హుజూర్‌నగర్ (7 గ్రామీణ ఆవాసాలు), పాలకవీడు (16)తోపాటు ఇమాంపేట నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు, మండలాలు, చిలకూరు(19), కోదాడ(20), అనంతగిరి(24), మునగాల(32), నడిగూడెం(17), పెన్‌పహాడ్(52), సూర్యాపేటలోని 15 గ్రామీణ ఆవాసాలు, 4 విలీన ఆవాసాలకు భగీరథ నీరు అందుతున్నాయని పేర్కొన్నారు.

గడువు పొడిగింపు

నాగారం: ఫెసిలిటేషన్ కేంద్రాల గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు స్థానిక తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఈనెల 9, 10 తేదీల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారాన్ని తిప్పికొట్టాలి



తిరుమలగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తిరుమలగిరి, నాగారం (తుంగతుర్తి): బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చుతారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న బూటకపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న పిలుపునిచ్చారు. బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బుధవారం తిరుమలగిరి, నాగారం మండలం పస్తాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు మాదిగలంతా ఏకమై బీజేపీకి ఓటెయ్యాలని కోరారు. తెలంగాణలో మాదిగల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, మండల శాఖ అధ్యక్షుడు ప్రశాంత్, వేముల వెంకన్న, మహేష్, మల్లయ్య, యాదగిరి, పరశురాములు, నాగార్జున్, సోంమల్లు, మల్లెపాక గణేష్, చింతకుంట్ల సైదులు, బొజ్జ నాగరాజు, మాతంగి అనిల్, కండే ప్రవీణ్ పాల్గొన్నారు.

బీజేపీనే గెలిపించాలి

నూతనకల్: బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారం ఆయన మాటఆలడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, జక్కుల ఉప్పలయ్య, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముత్యం వీరబాబు పాల్గొన్నారు.

జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలి



నూతనకల్ : చిల్పకుంట్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లు లక్ష్మి, సీపీఎం నాయకులు

నూతనకల్: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి కోరారు. బుధవారం మండలంలోని చిల్పకుంట్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు దండా వెంకట్‌రెడ్డి, పులుసు సత్యం, సామ సురేందర్‌రెడ్డి, తొట్ల లింగయ్య, అందెపల్లి లక్ష్మయ్య, సామ సరిత, బొజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి): కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా.. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చిన బీజేపీని ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. భువనగిరి సీపీఎం అభ్యర్థి ఎండీజహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కడెం లింగయ్య, ఏనుముల లింగమల్లు, కె.లింగయ్య, కొమురయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రామన్నగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, వజ్జె సైదయ్య, మర్రి సైదులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ప్రచారం



మద్దిరాల : కుక్కడంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తుంగతుర్తి: బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి, దేవునిగుట్టతండ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్, మల్యాలా రాములు, గుడిపాటి వీరయ్య పాల్గొన్నారు.

మద్దిరాల: బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ను గెలిపించాలని ఆ పార్టీ మద్దిరాల మండల అధ్యక్షుడు ఎస్‌పి.రజాక్ కోరారు. బుధవారం మండలంలోని మామిండ్లమడవ, కుక్కడం గ్రామాల్లో నినర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, మల్లు కళింగారెడ్డి, జలేందర్, పులుగుజ్జ యాకయ్య, బింగి భిక్షం, శ్రీనివాస్, శిలివేరు సతీష్, శిలివేరు లింగరాజు, మద్దెల లింగయ్య, నవిలా మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం: బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. బుధవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, ఎంపీటీసీ ఈరేటి స్వప్నఅంజయ్య, యారాల రాంరెడ్డి, చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, ఈదుల కిరణ్‌కుమార్, మహేందర్, తీగుళ్ల యాదగిరి, బండగొర్ల ఎల్లయ్య, ఈదుల వినోద్‌కుమార్, మల్లేష్, నాగయ్య, శేఖర్, రవి, వెంకటేష్, మహేష్, లింగరాజు, తరుణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: ఎంపీగా క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని వేల్పుచర్లలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్యయాదవ్, సంపత్ కిరణ్, ఖమ్మంపాటి నరేష్, మాజీ సర్పంచ్ కె.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ఇమాంపేటలో కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం మండలంలోని ఇమాంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చివ్వెంల: కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గాయంవారిగూడెం, ఐలాపురం, ఎంజీనగర్‌తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్‌నాయక్, ధరావత్ బాబునాయక్, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, నాగు, నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే పేదల గుండెచప్పుడు

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట): కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల గుండెచప్పుడు అని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని 40, 41, 17వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ల్లో రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో 90 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. పేదలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై బొంద పెట్టారని, ఇక ప్రజల మధ్య కులమతాల చిచ్చు పెడుతున్న బీజేపీకి ఈ లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు గట్టు శ్రీనివాస్, బైరబోయిన శ్రీనివాస్, జానకి రాములు, తండు శ్రీను, వీరమల్లు, కుమ్మరిగుంట్ల లింగయ్య, వల్దాసు దేవేందర్, రమణ, అమీర్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



17వ వార్డు ప్రచారంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

తుంగతుర్తి: తుంగతుర్తిలో ప్రభుత్వ భూమి(అసైన్డ్ ల్యాండ్) అన్యాక్రాంతమవుతోంది. ఇప్పటికే చాలామంది ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టగా వారికి గతంలో అధికారులు నోటీసులు జారీ చేశారు. తాజాగా మెయిన్ రోడ్డుకు పక్కన ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఎప్పుడో తాను కొన్నట్లు ధ్రువపత్రాలు సృష్టించి గ్రామపంచాయతీ కార్యదర్శి నుంచి ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకొని బోర్ కూడా వేశాడు. దీంతో ఆగకుండా ప్రభుత్వ ఆస్పత్రికి నీరు సరఫరా చేసే బావి పక్కన ఉన్న షెడ్డును కూల్చి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ వ్యవహారం బుధవారం వెలుగులోకి వచ్చింది. దీంతో కొందరు కాంగ్రెస్ నాయకులు ఈ విషయంపై పోలీసులు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడి, ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి భీమారెడ్డిని వివరణ కోరగా ఆ స్థలం ప్రభుత్వ భూమి కాదని, దానికి పట్టా ఉందని అందుకే ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇచ్చానని తెలిపారు. అంతేగాని బావి షెడ్డు కూల్చిన ఘటనకు తనకు ఎలాంటి సబంధం లేదని పేర్కొన్నారు.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి

తుంగతుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన బావి షెడ్డును కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బావి పక్కన ఉన్న భూమిని కొందరు వ్యక్తులు కొన్నామని చెబుతూ దవాఖానా బావి షెడ్డును, బావి అంచును జేసీబీ సహాయంతో కూల్చారన్నారు.

సెమినార్‌ను విజయవంతం చేయాలి

భానుపురి (సూర్యాపేట): సూర్యాపేటలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం పౌర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం–రాజ్యాంగం అనే అంశంపై నిర్వహించే సెమినార్‌ను విజయవంతం చేయాలని వేదిక సమన్వయకర్తలు కొంచెం చంద్రకాంత్, వీరేష్ తెలిపారు. బుధవారం సూర్యాపేటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలన భారత ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, ఆర్థిక పరిస్థితి మరింత కృంగదీసిందన్నారు. కొద్దిమందికే దేశ వనరులను ధారాదత్తం చేస్తున్నారని, నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్ల పేరుతో అవినీతిని చట్టబద్ధం చేసిందని విమర్శించారు. ఈ సెమినార్‌కు ప్రముఖ రచయిత, రాజకీయ ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బొడ్డు శంకర్, గోపి, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

జాజిరెడ్డిగూడెంలో గాలివాన బీభత్సం



జాజిరెడ్డిగూడెంలో కూలిన ఇల్లు



స్తంభాలు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలో మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో జాజిరెడ్డిగూడెం, కోడూరు, ఉయ్యాలవాడ, పర్సాయపల్లి గ్రామాల్లో 14 వరకు విద్యుత్ స్తంభాలు విరిగాయి. మూడు చోట్ల లైన్లు ఒరిగాయి. అలాగే గాలిదుమారంతో కురిసిన వర్షానికి ముదిరాజ్ కాలనీలో గీస లక్ష్యయ్యకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇల్లు కూలిపోవడంతో తనకు రూ.లక్ష మేర నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడంతో పాటు, ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేయాలని బాధితుడు లక్ష్మయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ మరమ్మతులు పూర్తి

అయితే బుధవారం విద్యుత్ సిబ్బంది టీంలుగా ఏర్పడి గ్రామాల్లో విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి బిగించారు. 3లైన్లు ఒరిగి పోయాయని వాటిని సరిచేయనున్నట్లు మండల ఏఈ వాస శ్రీకాంత్ తెలిపారు. వినియోగదారులు, రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి అంతరాయం ఏర్పడినా వెంటనే ప్రజలు తమకు సమాచారం అందించాలని కోరారు.



తిరుమలగిరిలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న తొండ గ్రామస్తులు

నష్టపరిహారం అందించాలని వినతి

తిరుమలగిరి (తుంగతుర్తి): ఇటీవల కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి తొండ గ్రామంలో ఇంటి పైకప్పులు లేచి పోయిన, ఇంటి గోడలు కూలిన వారికి నష్ట పరిహారం అందించాలని గ్రామస్తులు బుధవారం తిరుమలగిరి తహసీల్దార్ సుధకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్, ఏశిరెడ్డి, కృష్ణయ్య, రవీందర్ పాల్గొన్నారు.